జగనన్న సురక్షలో కోరిన ధృవపత్రాల పంపిణీకి సిద్ధంకావాలి: కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లాలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన ధృవ పత్రాలు ముద్రణ కు అవసరమైన కంప్యూటర్ లు, ప్రింటర్లు, స్కానర్లు సిద్దంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అమరావతి నుండి సి. ఎం. ఓ కార్యాలయ సెక్రటరీ భరత్ గుప్త వర్చువల్ విధానంలో జిల్లా లో జగనన్న సురక్ష క్యాంపు రోజు అందించాల్సిన ధృవ పత్రాలు , ఇతర ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా, తిరుపతి క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్, జేసి డి కె బాలాజీ , ఆర్డీఓ లు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు సూచిస్తూ సచివాలయం పరిధిలో సురక్ష సర్వే పూర్తి అయిన 7 రోజుల తరువాత జూలై 1 నుండి నెలపాటు క్యాంపులు నిర్వహించి అందించాల్సి వుందని అందుకు తగ్గ మెటీరియల్, హాలో గ్రామ్స్ , ప్రత్యేక పేపర్ వంటివి సిద్ధం చేసు కోవాలని సూచించారు. రేషన్ కార్డుల మార్పులు, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ , కుల ధృవీకరణ, ఆదాయ, ఆధార్ కు మొబైల్ అనుసంధానం వంటివి ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. నేటి వరకు 115 సచివాలయాలు 78 వేల గృహాల సందర్శన ఈ ఐదు రోజుల్లో చేపట్టామని 31 వేల టోకెన్లు రైజ్ అయ్యాయని అవసరమైన ధృవపత్రాలకు సర్వే జరిగిన 7 వ రోజు నుండి అంటే జూలై 1 నుండి నెలపాటు అందించాలని సూచించారు. ఈ సమీక్షలో డి ఆర్ ఓ కోదండామిరెడ్డి, ఆర్డీవోలు కనక నరసారెడ్డి , రామారావు , కిరణ్ కుమార్, డి ఎల్ డి వో సుశీల దేవి పాల్గొన్నారు.

క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్‌చే సర్టిఫికెట్లు పంపిణీ

విశాలాంధ్ర - తిరుపతి : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్విజ్ పోటీలు శ్రీ పండిట్ నెహ్రూ మునిసిపల్ పాఠశాలలో నిర్వహించడం జరిగినదని, ఈ పోటీలలో తిరుపతి జిల్లా 34 మండలాలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సుభాష్ తెలిపారు. ఇందులో ప్రథమ బహుమతి తొండమనాడు -యోగేష్ , అభిలాష్ ద్వితీయ బహుమతి వెంగమాంబ పురం కార్తీక్ గీతిక తృతీయ బహుమతి చిన్న గొట్టిగల్లు ముజాహిద్ తేనిష్ బహుమతులు సాధించిన విద్యార్థులకు గౌరవ కలెక్టర్ వెంకటరమణారెడ్డి గారు మెడల్ మరియు సర్టిఫికెట్ అందజేశారు. వీటితోపాటుతోప్రథమ బహుమతి 10000 వేల రూపా యల , రెండవ బహుమతి 7500 రూపాయలు మూడవ ప్రైజు 5000 రూపాయలు అందజేయడం జరుగుతుందని, ఇందులో తొండమనాడు విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారని ఎల్డిఎం తెలిపారు. వీరు జూలై నెల 14వ తేదీ రాష్ట్రస్థాయి ఆర్బిఐక్విజ్ పోటీలలో విశాఖపట్నంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్ర మము తిరుపతి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సుభాష్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో సీఎంఓ సురేష్ మరియు ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి పాల్గొన్నారు.

పేద ప్రజలకు రాస్ సేవలు ఎనలేనివి

- ప్రధానోపాధ్యాయులు మస్తానయ్య

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాస్ సంస్థ గత 43 సంవత్స రాలుగా, ఎన్నో సేవా కార్యక్రమాలను చిన్నపిల్లల మొదలు వయోవృద్ధుల వరకు ఉచితంగా నిర్వహిస్తున్నదని, పేదప్రజలకు రాస్ సేవలు ఎనలేనివని ప్రధానోపా ధ్యా యులు మస్తానయ్య అన్నారు. రాష్ట్రీయ సేవా సమితి పొదుపు సంఘాల సంచాల కులు వి.నాగరాజు ఆధ్వ ర్యంలో శ్రీకాళహస్తి ఏరియా అంజూరు గ్రామ హైస్కూల్ నందు రాస్ పొదుపు సంఘాల కుటుంబ సభ్యులకు, శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మస్తానయ్య ప్రారంభించి మాట్లాడుతూ రాస్ సంస్థ గత 43 సంవత్సరాలుగా, ఎన్నో సేవా కార్యక్రమాలను చిన్న పిల్లల మొదలు వయోవృద్ధుల వరకు ఉచితంగా నిర్వహించడం ఎంతో అభినం దనీయం అన్నారు. ఈనాడు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనది తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 180 మంది మహిళలు, పురుషులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఇందులో ఆపరేషన్ అవసరం అని గుర్తించిన వారందరిని నేరుగా అరవింద్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. నేటి గురువారం ఆపరేషన్ చేస్తామని అరవింద్ కంటి ఆసుపత్రి డాక్టర్లు లహరి, మధురిమ బృందం తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచి సురేష్, హాస్పటల్ సిబ్బంది, రాస్ మహిళా వాణి ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, ఫీల్డ్ ఆఫీసర్లు వినోద్, వెంకట కుమార్ అనిమే టర్లు పల్లవి, జయంతి ,స్వరూప, జోష్న, జయ లలిత, దివ్య, క్లస్టర్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

పండగ దినమైన పని చేయాల్సిందే : ప్రత్యేక అధికారి శేఖర్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: పండగ దినమైన పనిచేయాల్సిందేనని మండల ప్రత్యేక అధికారై న జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ పేర్కొన్నారు మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో డి నరసింహారావు అధ్యక్షతన జగనన్న కార్యక్రమ సమీక్ష సమావేశం నిర్వహించారు జగనన్న సురక్ష కార్యక్రమంపై సమీక్ష సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ ప్రత్యేక అధికారిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతి గడపగడప సమస్యను పరిష్కరించే దిశగా పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది, జూలై 1 తేదీ నుండి 31 తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామ, అవార్డు,సచివాలయాల మండల స్థాయి క్యాంపులు అధికారులు నిర్వహించడం జరిగింది. మండలంలోని 28 పంచాయతీలలో అర్హులు అయిన ఏ ఒక్కరు మిగిలిపోకుండా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చేందుకు ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ సమస్యలు పరిష్కరించే విధంగా నివేదికలు తయారు చేయాలన్నారు. ఇప్పటికే గ్రామాల్లో ముందస్తుగా వాలంటీర్లకు వాట్సప్ ఎస్ఎంఎస్ ల ద్వారా సచివాలయాల పరిధిలో క్యాంపులు తేదీలను ప్రకటించడం జరిగింది.అన్ని శాఖల అధికారులు వారు వారి వంతున సమిష్టిగా పనిచేయాలన్నారు,జగనన్న సురక్ష కార్యక్రమం లో సమస్యలు పరిష్కరించే దిశలో పనిచేయుటకు అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శివయ్య, మండల విద్యాశాఖ అధికారులు, కే రవీంద్రనాథ్,ఆవుల ముని సుబ్రహ్మణ్యం, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శులు సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణకు రక్త పరీక్షలు ఎంతో అవసరం

ఉచిత వైద్య శిబిరాలను పర్యవేక్షించిన హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గంలో ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా అందరికంటే ముందుగా నేనున్నాను అంటూ భరోసా కల్పించే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన నియోజక వర్గ ప్రజల ఆరోగ్యం విషయంలో అంతే ముందు చూపును ప్రదర్శించారని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బుధవారం చంద్రగిరి మండల పరిధిలోని నరసింగాపురం, మిట్టపాళెం, బుచ్చినాయుడుపల్లి ప్రాంతాల్లో జరిగే ఆరోగ్య శిబిరాలను పర్యవేక్షించారు. అక్కడ జరుగుతున్న రక్త పరీక్షలు, గుండె పరీక్షలు, వైద్యుల పరిశీలన , ప్రజలకు అందుతున్న అల్పాహారం, భోజనం సదుపా యాల పై అక్కడి అధికారులతో చర్చించారు. అనంతరం గ్రామంలో కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కరోనా తర్వాత రకరకాల జబ్బులతో ఆకస్మిక మరణాలు సంభవిస్తున్నాయని, వాటి నుంచి బయట పడాలంటే ముందుగా రక్తపరీక్షలు, గుండె పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆ పరీక్షల ద్వారా ఏదేనీ సమస్యలు గుర్తించినట్లయితే అందుకు తగిన వైద్యం తీసుకునే వీలుంటుందని, తద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి వాలంటీరు వైద్య సేవల విషయంలో అశ్రద్ధ చేయకుండా అందరినీ తీసుకువచ్చి పరీక్షలు చేయించుకునేలా చూడాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు వాలంటీర్లను పర్యవేక్షించాలని, బలవంతంగా ఎవ్వరినీ శిబిరం వద్దకు తీసుకు రాకుండా పూర్తి స్థాయి అవగాహన కల్పించిన తర్వాతనే రక్త పరీక్షలు చేయించాలన్నారు. చివరగా భోజనం, త్రాగునీరు వసతులపై స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో చర్చించారు.

ముల్లకంపల తరహాలో చెట్ల టెండర్లలో గోల్‌మాల్

ఈ టెండర్ పిలవకపోవడంలో మతలబు ఏమిటో..? రూ.50 లక్షలకు పైగా విలువ చేసే చెట్ల విక్రయానికి లోపాయకారి ఒప్పందం.?

వెంకటేశ్వరా కో - ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లిక్విడేషన్‌లో దగా.? అవకతవకలపై ఆగ్రహం వ్యక్తం చేసిన రామానాయుడు

విశాలాంధ్ర - రేణిగుంట : శ్రీ వెంకటేశ్వరా కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో రూ.50 లక్షలకు పైగా విలువ చేసే చెట్ల విక్రయంలో లోపాయ కారి ఒప్పందం జరిగిందని సీపీఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు రామానాయుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ రేణిగుంట మండలం గాజుల మండ్యం శ్రీవేంకటేశ్వర కో - ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో ఇటీవల లిక్విడేషన్ ప్రక్రియకు మొదలుపెట్టినట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అందులో భాగంగా మొదట ఫ్యాక్టరీ ఆవరణలోని ముల్లకంపలు, 800కు పైగా వున్న చెట్లు, వేలం వేసేందుకు పూనుకొందన్నారు. ఫ్యాక్టరీ సంరక్షణ కోసం గత సంవత్సరం నియమించిన 13 మంది తాత్కాలిక ఉద్యోగులకు జీతాల కోసం ఈ వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని కేటాయించాల్సిందిగా రాష్ట్ర కేన్ కమిషనర్ ఆదేశాలిచ్చారన్నారు. ఆ మేరకు ఈనెల 12వ తేదీన ముల్లకంపల అమ్మకం కోసం టెండరు ఇచ్చి స్థానికంగా ఒక వ్యక్తికి రూ.4.35 లక్షలకు దాఖలు చేశారు. దీనిపైన స్థానికంగా పెద్ద రాద్ధాంతమే జరిగిందని, రూ.6 నుంచి 10 లక్షల విలువ చేసే ముల్లకం పల టెండరు దక్కించుకునేందుకు తీవ్ర పోటీ వున్నా టెండరు బ్యాక్సులు గోల్‌మాల్‌చేసి స్థానిక వ్యక్తికే కట్టబెట్టారన్నారు. తద్వారా సంస్థ తీవ్రంగా నష్టపోయిందని, స్థానిక రాజకీయ నాయకులకు, లిక్విడేటర్‌కు లోపాయ కారి ఒప్పందంతోనే ఇలా జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారన్నారు. ఇది ఇలా వుండగా రూ.50 లక్షలకు పైగా విలువచేసే 800 చెట్లును ఈనెల 28వ తేదీన వేలం వేసేందుకు టెండరు నోటీ సును లిక్వి డేటర్ జారీచేశారు. సాధారణంగా లక్షకు పైగా విలువగల ఆస్తుల ను ఈ టెండరు ద్వారానే పిలవాల్సి వుందన్నారు. అయితే ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా టెండర్లలో కనీ సం ప్రభుత్వ కనీస ధర కూడా పొందుపరచకుండా టెండరు పిలవడంలో ఆంతర్య మేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారన్నారు. ముల్లకంపల టెండ రులో జరిగిన బాగోతమే చెట్ల వేలంలో కూడా జరిగే అవకాశ ముందని స్థానికులు ఆవేదన చెందుతున్నారన్నారు. అయితే భవిష్యత్తులో రూ. 500 కోట్ల విలువ చేసే 160 ఎకరాల ఫ్యాక్టరీ భూమి రూ.10 కోట్ల విలువ చేసే మిషనరీలు, వేలం వేసే ప్రక్రియలో కూడా మరిన్ని అవకతవకలు జరిగే ప్రమాదముందని పలువురు ఆరోపిస్తున్నారన్నారు. వీటిన్నైనా జాగ్రత్తగా నిర్వహించి సహకార సంఘం ఫ్యాక్టరీ ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. రాష్ట్రంలో రేణిగుంట షుగర్ ఫ్యాక్టరీతో పాటు సహకార కర్మాగారాలన్నింటినీ పునః ప్రారంభిం చాలన్నారు. గతంలో గురవారెడ్డి కమిటీని ప్రభు త్వం నియమించిందన్నారు. ఈ కమిటీ సిఫార్సుల మేరకు పునఃప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని. అయితే కమిటీ సిఫార్సులను బుట్ట దాఖలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా 6 చక్కెర కర్మా గారాలు మూసివేత దిశగా చర్యలు చేపట్టడం శోచనీయ మన్నా రు. ఇది ఇలా వుండగా కనీసం లిక్విడేషన్ ప్రక్రి యలో సైతం పారదర్శకత లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ ఒత్తిళ్లతో అవినీతి అధికారుల అండతో ఫ్యాక్టరీ ఆస్తు లను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. అక్కడ పనిచేసిన ఉద్యోగులు, సిబ్బందికి ఏడు సంవత్సరాలుగా జీతాలు ఇవ్వకపోవడం, రైతులకు షేర్ క్యాపిటల్‌ను చెల్లించకపోవడం అమానుషమన్నారు. వెంటనే ప్రభుత్వం ఇలాంటి తప్పుడు నిర్ణయాలను మానుకొని ఇకన్నైనా రైతులను, ఉద్యోగులను ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శాంతియుత వాతావరణంలో

బక్రీద్ పండుగను జరుపుకుందాం

- జిల్లా వ్యాప్తంగా గట్టి భద్రతా చర్యలు

విశాలాంధ్ర-తిరుపతి: ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా అల్లా అనుగ్రహం ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వారి జీవితం సుఖశాంతులతో ఆనందంగా గడపాలని ఆశిస్తున్నానని జిల్లా ఎస్పీ .పి.పరమేశ్వరరెడ్డి ఆకాంక్షించారు.బక్రీద్ పండుగ మరియు తొలి ఏకాదశి పండుగ పర్వదినాలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ. పి.పరమే శ్వర రెడ్డి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ తిరుపతి ఒక శాంతి నిలయం ఇక్కడ అన్నీ మతాలు ఒక్కటే ఒకరి మనోభావాలను ఒకరు గౌరవించుకుంటూ సంతోషంగా ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని కోరారు.అందరూ ఐకమత్యంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా శాంతియుతంగా మిత్ర భావంతో ప్రేమను పంచుకుంటూ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రార్ధన మందిరాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నోడల్ అధికారిగా తిరుపతి శాంతి భద్రతల అడిషనల్ ఎస్పి కులశేఖర్ వారిని నియమించి అన్ని ఏర్పాట్లు పగడ్బం దీగా నిర్వహించడం జరుగుతుందన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రార్థన మందిరాలు మసీదుల కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడి భద్రతా పరమైన అంశాలపై అధికారులు చర్చించారు 24 గంటలు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని ప్రత్యేకంగా సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపుల పై జిల్లా పోలీస్ శాఖ గట్టి నిఘా ఉంచిందని ఆకతాయి చేష్టలతో సోషల్ మీడి యాలో వదంతులను ఉద్దేశపూర్వకంగా సృష్టిస్తే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.సర్వ మతాల సమ్మేళనమైన భారతావనిలో తిరుపతి నగరం ఒక ఆధ్యాత్మిక నగరం ఇక్కడ ఇలాంటి అలజడు లకు తావు లేదు మనం బాగుంటే మన చుట్టూ అందరూ బాగుంటారు భిన్న భావాలు మన చుట్టూ ఉన్నప్పటికీ ఇప్పటివరకు సోదర భావంతో ఎలాంటి ఘటనలకు తావుఇవ్వకుండా ప్రశాంతంగా జీవించగలుగుతున్నాము ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తారని ఆశిస్తున్నానని తెలి పారు.పార్కింగ్ కొరకు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో తమ వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసి ఇతర వాహన దారులకు ఎలాంటి ఇబ్బందికర వాతావరణం లేకుండా చూడాలని కోరారు .ఏదైనా ఘటన గురించి ముందస్తు చట్టబద్ధమైన సమాచారం ఇస్తే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. ముఖ్యంగా ఆలయాలు, ప్రార్థనా మందిరాలు మరియు బహిరంగ ప్రదేశాల వద్ద ఎలాంటి జీవ హింస చేయరాద న్నారు.ఏదైనా సమాచారం ఉంటే 80999 99977 నోడల్ అధికారి 9491361257 నంబర్ కు సమాచారము అందించి ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి, ఐపీఎస్. ఒక ప్రకటనలో వెల్లడించారు.

ప్రజల్లోకి వెళ్లి ప్రతి ఓటరును కలవండి

ఓటరు వెరిఫికేషన్‌లో అనుమానాలు ఉంటే పార్టీ దృష్టికి తీసుకురండి: పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రజల్లోకి వెళ్ళి ప్రతి ఓటరును కలిసి టీడీపీ చేసిన ప్రగతిని వివరించాలని తెలుగు దేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం చంద్రగిరి పంచాయితీ, కొత్తపేట, దాసరివీధిలో క్లస్టర్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లతో "పులివర్తి సుధారెడ్డి" సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు వెరిఫికేషన్ అత్యంత కీలకమని సూచించారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగించాలన్నారు. ఎక్కడ ఎలాంటి అనుమానాలు ఉన్నా వెంటనే పార్టీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే రాబోయే ఎన్నికలలో పులివర్తి నాని గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాల న్నారు. ప్రజల్లోకి వెళ్ళి, తెలుగుదేశం పార్టీ చేసిన ప్రగతిని వివరించాలని కోరారు. వైసీపీ వైఫల్యాలను వివరించడంతో పాటు, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కార దిశగా పనిచే యాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించబోతుందని తెలిపిన పులివర్తి సుధారెడ్డి ఇప్పటి నుంచే ప్రజలతో మమేకం కావాలన్నారు. వార్డులలో నెలకొన్న సమ స్యలపై ఆయా వార్డుల నాయకులు దృష్టి సారించడంతోపాటు నాని దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో సినీనటి హెబ్బా పటేల్

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం సినీ నటి హెబ్బాపటేల్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు. కాగా తిరుపతి రష్ ఆస్పత్రి అధినేత, శాసనమండలి సభ్యులు డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం కూడా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

జగన్నాటకంలో బలైన 'అమ్మ ఒడి' : డా.యం.ఉమేష్‌రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అధికారంలోకి రావడానికి పదేపదే అబద్దాలు చెప్పి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకాన్ని భ్రమల్లో ముంచి గత ఎన్నికలలో ఓట్లు దండుకున్న జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆడుతున్న జగన్నాటకంలో 'అమ్మ ఒడి' బలై పోయిందని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా ఒక తల్లికి ఎంతమంది పిల్లలు ఉన్నప్పటికీ, బడికి వెళ్ళే పిల్లలందరికీ అమ్మ ఒడి పథకం వర్తింపజేసి ఒక్కో బిడ్డకు సంవత్సరానికి పదిహేను వేల రూపాయలు ప్రతీ సంవత్సరం జనవరి నెలలో బిడ్డ తల్లి ఖాతాలో నేరుగా జమయ్యే విధంగా బటన్ నొక్కుతానన్న జగన్మోహన్ రెడ్డి లబ్ధిదారుల సంఖ్యను మాత్రం బాగానే నొక్కాడని ఉమేష్ ఆరోపించారు.ఇస్తానన్న పదిహేను వేల రూపాయలలో కూడా రెండు వేల రూపాయలు కోత పెట్టి జగన్మోహన్ రెడ్డి తన అధికార జులుంతో బడికెళ్ళే పేద పిల్లల తల్లిదండ్రులను దోచుకుం టున్నాడని ఉమేష్ ఆరోపించారు.విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలల నిర్వహణలో అవసర మయ్యే ఆర్థికపరమైన అంశాల్లో బడి పిల్లల కుటుంబాలపై భారం మోపకూడదని తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాఠశాలలో గల మరుగుదొడ్ల నిర్వహణ పేరుతో బడి పిల్లల వద్ద నుండి తలా రెండు వేల రూపా యలు వసూలు చేసుకోవడం జగన్ యొక్క రెండు నాల్కల ధోరణికి నిదర్శనం అని ఉమేష్ ఆరోపించారు.ఏ యేటికి ఆ యేడు అమ్మఒడి లబ్దిదారుల సంఖ్యలో కోత పెట్టుకుంటూ వచ్చిన జగన్మోహన్ రెడ్డి గతేడాది కంటే ఈసారి 1.34 లక్షల మందికి అమ్మ ఒడి పథకాన్ని దూరం చేశారు. ఇలా చేయడం ద్వారా ఒక్క ఏడాది లోనే జగనన్న ప్రభుత్వం సుమారు రెండు వందల కోట్లు తల్లులకు దక్కకుండా అడ్డుకున్నదని ఉమేష్ ఆరోపించారు.పేదింటి తల్లిదండ్రులపై ఎక్కువగా ప్రభావం చూపే 'అమ్మ ఒడి' లాంటి పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందజేయకుండా, సవా లక్ష నిబంధనలు సాకుగాచూపి రాజకీయకోణంలో లబ్ధి దారులను ఎంపిక చేసుకుంటున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చివరి రోజులు అతి దగ్గరలోనే ఉందని ఉమేష్ హెచ్చరించారు.

ముక్కంటికి బంగారు, వెండి ఉరువులు వితరణ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తిరుపతికి చెందిన నల్లబోయిన గంగాధర్ యాదవ్, అంజూ యాదవ్ అనే భక్తులు బుధవారం శ్రీకాళహస్తీశ్వరస్వామికి 460. 96 గ్రాముల బరువు గల 108 వెండి బిల్వ పత్రాలు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి 6.96 గ్రాములు బరువు గల బంగారు ముక్కు పుడక వితరణ చేశారు. ఆలయ అధికారులు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పీఆర్వో విజయసారథి, యుగంధర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చంద్రగిరి: రూరల్ ఆరోగ్య శిక్షణా కేంద్రం డాక్టర్ .ఐ యుగంధర్ అధ్యక్షతన మల్లయ్య పల్లి గ్రామం నందు గర్భవతులు , బాలింతలు, మహిళలు, ఎదుర్కొంటున్న రక్తహీనత సమస్యపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఎం.టాటాబాయి మాట్లాడుతూ గర్భవతులు, రక్తహీనత రాకుండా గర్భం మొదటి నుంచే ఆకుకూరలు ,బెల్లము, రాగులు నువ్వులు , చిక్కీలు ప్రతిరోజు ఏదో ఒక రూపంలో ఆహారంలో భాగమయ్యే విధంగా తీసుకోవాలని ప్రతినెలా క్రమం తప్పకుండా డాక్టరు చేత పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎస్ పద్మావతమ్మ సూపర్వైజర్ నారాయణ రాజు తులసీరామ్ ఏఎన్ఎం ఆశ గ్రామస్థులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై అలసత్వం వద్దు : కమిషనర్

విశాలాంధ్ర- తిరుపతి : జగనన్న సురక్ష కార్యక్రమంపై అలసత్వం వద్దని, ప్రజలందరికి జగనన్న సురక్ష గురించి విపులంగ వివరించి, వారికి అవసరమైన సర్టిఫికెట్స్ మంజూరు చేయించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాల యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేసే విధానంపై నగరపాలక సంస్థ అధికారులతో కమిషనర్ హరిత ఐఏఎస్ బుధవారం సాయంత్రం సమిక్షించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులతో కమిషనర్ హరిత మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరి ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతో, అర్హులై వుండి కూడా కొన్ని సర్టిఫికెట్లు లేక పథకాలను పొందలేక పోతున్న వారిని సర్వే ద్వార గుర్తించి వారికి పథకాలు అందేలా చూసేందుకే ఈ జగనన్న సురక్ష కార్యక్రమమని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా ప్రజలకి అవసరమైన 11 రకాల సర్టిఫికెట్స్ క్యాస్ట్, నివాస ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, బర్త్, డెత్ ధ్రువీకరణ పత్రాలు, మ్యారెజ్ సర్టిఫికెట్స్, ఫ్యామిలి మెంబర్స్ సర్టిఫికెట్స్, కొత్తరేషన్ కార్డ్, రేషన్ కార్డ్ విభజన, భూకొనుగోలు అనంతరం ఆన్లైన్లో నమోదు, ఆన్లైన్లో భూవివరాల నమోదులో మార్పులు చేర్పులు, కౌలు గుర్తింపు కార్డులు ఎలాంటి చార్జీలు తీసుకోకుండ ఇవ్వడం జరుగుతుందని ప్రజలందరికి తెలియజేయాలన్నారు. ప్రజల చేత దరఖాస్తు చేయించి ఉచితంగా అందించాలన్నారు. ప్రజల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి సర్టిఫికెట్స్ ను సిద్దం చేయించి, మీ ఏరియా పరిధిలో మీకు కేటాయించిన తేదిలో జరిగే క్యాంపుకు వారిని పిలిపించి సర్టిఫికెట్స్ ను అందజేయడం జరుగుతుందన్నారు. క్యాంపులు జరిగే చోట ప్రజలకి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మన పరిధిలో పకడ్బందిగా చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, ఆర్.ఎఫ్.ఓ శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారి సేతు మాధవ్, ఫైర్ ఆఫీసర్ శ్రీనాథ్ రెడ్డి, డిఈలు, ఆర్.ఐలు, శానిటరీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

మెడికవర్ ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: తడలో మెడికవర్ ఆసుపత్రి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెడికవర్ ఆసుపత్రి సేవలు తడలో అందించేందుకు ఏర్పాటుచేసిన ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలుపుతున్నానని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు. ఇప్పటికీ ఆంధ్ర, తెలంగాణ మహారాష్ట్ర రాష్ట్రాల్లో దాదాపు 28 శాఖలతో మెడికవర్ ఆసుపత్రి వైద్యసేవలు అందిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రజలకు మెడికవర్ ఆసుపత్రి వల్ల ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా సూపర్ స్పెషాలిటీ సేవలను తడలోనే అందించే అవకాశం కల్పించడం శుభ పరిణామం అన్నారు. ముందుగా ఇక్కడ ప్రాథమిక చికిత్స చేసి ఇంకా ఉత్తమ వైద్య సేవలు అవసరమైనట్లయితే నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్ తరలించే ఏర్పాట్లు కూడా చేయడం అభినందించదగిన విషయం అన్నారు .ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు సెంటర్ హెడ్ డాక్టర్ గణేష్ మాట్లాడుతూ సూళ్లూరుపేట, తడ, శ్రీ సిటీ శ్రీహరి కోట తదితర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా మెడికవర్ క్లినిక్ తడలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముందుగా ఇక్కడ ఈసీజీ ,వైద్య పరీక్షలు ,అన్ని రకాల హెల్త్ చెకప్ లు , నిర్వహించడం ప్రాథమిక చికిత్సలు ఇక్కడే జరిపి అవసరమైన ఉత్తమ వైద్యం కోసం నెల్లూరు, చెన్నై వంటి ప్రాంతాలకు తరలించడం జరుగుతుంద న్నారు. మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ కన్సల్టేషన్స్ మరియూ క్లినికల్ లేబరేటరీ పరీక్షలు, కూడా ఇక్కడ చేసుకునే వీలు ఉందన్నారు . అంతేగాక 24- 7 డాక్టర్లు, వైద్య సిబ్బంది, అందుబాటులో ఉంటారన్నారు. అనేక ఆరోగ్య సమస్యలకు ఇక్కడ చికిత్సలు లభిస్తాయని, ఈ ప్రాంత ప్రజలు మెడికవర్ హాస్పిటల్ వారి మెడికవర్ క్లినిక్ వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రారంభానికి ముందుగా ఎమ్మెల్యే చే జ్యోతి ప్రజ్వలన, పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తడ మండలం ఎంపీపీ కొలవి రఘు రెడ్డి మండలం సర్పంచ్ శశి కుమార్ మునస్వామి గండవరం సురేష్ రెడ్డి మరియు మెడికవర్ క్లినిక్ మార్కెటింగ్ మేనేజర్ ఉదయ భాస్కర్ నర్సింగ్ హెడ్ శైలజ వీఆర్ఓచందువర్మ,హాస్పిటల్‌సిబ్బందిమరియువైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

అందరికీ సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర – వి. కోట: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో అందరికి సంక్షేమ పథకాలు అందివ్వడమే లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెర్నిపల్లి పంచాయతీ పరిధిలోని దయ్యాలపల్లి, నీలం దాసార్లపల్లి, మిట్టూరు, నెర్నిపల్లి పంచాయతీ కేంద్రంలో గడప గడపకూ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా.. అంటూ అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలో ముఖ్యమంత్రి సహానిథి కింద ఒకరికి రెండు లక్షల నలభై వేలు, ఇద్దరికి చరో రెండు లక్షల చొప్పున మొత్తం రూ ఆరు లక్షల నలభై వేల రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి కె. యువరాజ్, వైస్ ఎంపిపిలు లక్ష్మన్ రెడ్డి, డా, తమీం ఖాన్, వి. కోట పంచాయతీ ఉప సర్పంచ్ అక్మల్ బాష, ఇతర పంచాయతీ ల సర్పంచులు దామోదర్, సుభాష్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

: టిడిపి నేతల డిమాండ్

విశాలాంధ్ర – రామకుప్పం : రామకుప్పం ఎస్ఐ పై కఠిన చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు వారం రోజుల క్రితం మండల పరిధిలోని ఉన్సిగానిపల్లి పంచాయతీ కి చెందిన దళిత మాజీ సర్పంచ్ మహాదేవి జయశంకర్ తమ నివాసం వద్ద గ్రామానికి చెందిన కొంతమంది డ్రైనేజీ కాలువలను ధ్వంసం చేసి సెప్టిక్ ట్యాంకు నిర్మాణం పనులు చేయడానికి యత్నించారని ఈ విషయాన్ని రామకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు కాని ఎస్ఐ కృష్ణయ్య ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని సంభందిత వ్యక్తుల పై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరినా ఫలితం లేకుండా పోయింది చేసేది లేక ఈ నెల 17 వ తేదీన కుప్పం కోర్టు లో బాధితులు న్యాయమూర్తి కి న్యాయం చేయాలని కోరారు బాధితుల ఫిర్యాదును ఎందుకు స్పందించడం లేదని ఎస్ ఐ పై విచారణకు ఆదేశించిన బాధ్యతుల ఫిర్యాదు నమోదు చేయాలని న్యాయమూర్తి ఎస్ ఐ కృష్ణయ్య ను ఆదేశించారు. దీనిపై ఆగ్రహించిన ఎస్ఐ కృష్ణయ్య నాపైనే ఫిర్యాదు చేస్తారారా నీకు ఎంత ధైర్యం అంటూ మాజీ సర్పంచ్ దంపతుల బూతులతో దుర్భాషలాడి మిమ్మల్ని ఎన్కౌంటర్ చేస్తా నంటే ఆగహం కానీ ఇంతవరకు ఎస్ఐ పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బుధవారం మండల పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి బందార్ల పల్లి క్రాస్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, డాక్టర్ సురేష్ బాబు, మాజీ జెడ్పిటిసి రాజ్ కుమార్, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నారాయణాచారి తదితరులు మాట్లాడుతూ ఎస్ ఐ కృష్ణయ్య పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు అంజనేయ రెడ్డి , వెంకటరమణ, వెంకటాచలం విజయ్ కుమార్ రెడ్డి ,టీవీ రవి మరియు నియెజకవర్గ దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఘనంగా డాక్టర్ థామస్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర –కార్వేటినగరం : జీడి నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం థామస్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం కార్వేటినగరం టిడిపి కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమినేని చిట్టిబాబు నాయుడు విచ్చేసి డాక్టర్ థామస్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసే 2024 లో ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని కార్యకర్తలకు విలువనిచ్చారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు నాయుడుని సీఎం చేయడానికి సిద్ధంగా ఉన్నారని జోష్యం చెప్పారు. డాక్టర్ థామస్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాజేంద్రారెడ్డి, జీడి నెల్లూరు బీసి సెల్ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, సీనియర్ నాయకుడు వాసుదేవరెడ్డి, నాయకులు మోహన్, బిగలరమేష్, ప్రసాద్,తిరుమల,పరందాం, సోమశేఖర్ యాదవ్,జగన్నాథం, కేశవులు,దాము, చంద్రమోహన్, సందని, నేత ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష- ప్రజలకు రక్ష :ఎంపిపి

విశాలాంధ్ర –పులిచెర్ల–కల్లూరు: –రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష సంక్షేమ కార్యక్రమం ప్రజలకు రక్ష అని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలంలోని కావేటి గారి పల్లె, రాయవారిపల్లె ,ఎల్లంకి వారి పల్లె ,మంగళంపేట, గద్దం వారి పల్లె ,కమ్మ పల్లె, పులిచెర్ల సచివాలయాల పరిధిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై జగనన్న సురక్షి ద్వారా అందిస్తున్న సేవల గురించి ప్రజలకు తెలియజేశారు. రేషన్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ, పత్రం భూములకు సంబంధించిన ముటేషన్లు ,ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, 11 సేవలు జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అందజేయాలని కోరారు. ఎటువంటి సమస్యలు ఉన్న అధికారులకు వాలంటీర్లకు ప్రజలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాశీ ప్రసాద్, ఈశ్వరి గోవర్ధన్, సర్పంచులు సులోచన, నాగరాణి, అనిత, అమరావతి, సుజాత, వెంకటేష్, మధు ,వాసు దేవరెడ్డి ,మునిరత్నం,ఎంపీటీసీలు గీతాంజలి ,భార్గవి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగరాజ ప్రసాద్, సచివాలయాల కన్వీనర్ మురవత్ భాష , వైసిపి నాయకులు నాదమునిరెడ్డి, సచివాలయాల కన్వీనర్లు, గృహసారధులు ,వాలంటీర్లు పాల్గొన్నారు.

వి. కోట అర్బన్ సిఐగా ఆశీర్వాదం

విశాలాంధ్ర – వి. కోట: వి. కోట అర్బన్ పోలీసు స్టేషన్ సి.ఐ.గా ఆశీర్వాదం బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ప్రసాద్ బాబు బదిలీ పై వెళ్లగా ఆయన స్థానంలో కల్లూరు నుండి ఆశీర్వాదం ఇక్కడికి వచ్చారు. ఇటీవల ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై రాంభూపాల్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎస్సైగా మనోహర్ ఇక్కడికి రావడం తెలిసిందే.

శేష వాహనంపై ఊరేగిన శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి



విశాలాంధ్ర – కార్వేటినగరం : కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు శేషవాహనంపై పురవీధులో ఊరేగారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, చేపట్టి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. ఈ క్రమంలో బాగంగా మధ్యాహ్నం భాగవతారిణి రెడ్డెమ్మ ద్రౌపదీ మాన సంరక్షణ ఘట్టాన్ని భక్తులకు కనులకు కట్టినట్లుగా హరికథ కాలక్షేపాన్ని నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ఊరేగింపుగా ఉభయ దారులైన క్షత్రియకులస్తులు ౨ సారెను తీసుకొచ్చి సమర్పించారు. దీంతో ద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామివారిని పట్టు వస్త్ర సుగంధపుష్పాలు, వివిధ రకాల ఆభరణాలతో అర్చకులు కుమారస్వామి ఆచారి ప్రత్యేకంగా అలంకరించి శేషవాహనంపై పవళించిన స్వామివార్లను ప్రత్యేక వాహనంపై ప్రతిష్టించి నగర వీధులలో ప్రత్యేక వాయిద్యాల నడుమ బాణాసంచాలు పేల్చి అంగరంగ వైభవంగా ఊరేగించారు.

ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారిలో దుర్వాసన

విశాలాంధ్ర – సోమల: మండల కేంద్రమైన సోమల నుండి ఎంపీడీవో, తాసిల్దార్, మండల విద్యా వనరుల కేంద్రం, వెలుగు, ఉపాధిహామీ అలాగే పాఠశాల లకు వెళ్ళే విద్యార్థులు ,పాదచారులు కార్యాలయాలకు వెళ్లే దారిలో బోయకొండ గంగమ్మ ఆలయ సమీపంలో ఉన్న వంక వద్ద కోళ్ల వ్యర్ధాలు, చెత్తాచెదారం వేస్తుండడంతో కుళ్ళిన కోళ్ళ వ్యర్ధాల దుర్గంధంతో ఆ దారిన వెళ్లాలంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రతిరోజు మండల స్థాయి అధికారులు కార్యాలయాలకు వెళ్లాలంటే ఈ మార్గం నుండే కార్యాలయాలకు వెళ్లాల్సి ఉంటుంది. సమీప గ్రామాల ప్రజలు నిత్యం సోమలకు నిత్యావసర సరుకుల కోసం వచ్చి వెళుతూ ఉంటారు. వంకలో కోళ్ల వ్యర్ధాలను ఇతర దుర్గంధం వెలువరించే వ్యర్థాలను వేస్తూ ఉండడం కారణంగా వంక వద్దకు నిర్మించిన కల్వర్టు వద్దకు రాగానే దుర్గంధం వెలువరిస్తూ అటుగా వెళ్లేవాళ్లు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అంతేకాకుండా బోయకొండ గంగమ్మ ఆలయం అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు కూడా ఈ దుర్గందం బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు పంచాయతీ సిబ్బంది సమన్వయంతో వంక వద్ద కోళ్ల వ్యర్థాలను వేయకుండా నిలువరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇంటర్ అర్హతతో ఐటి ఉద్యోగ అవకాశాలు:కలెక్టర్

విశాలాంధ్ర –చిత్తూరు: ఇంటర్మీడియట్ అర్హతతో ఐటి ఉద్యోగ అవకాశాలు కల్పన పై విద్యార్థులు తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. బుధవారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రం నందు హెచ్ సి ఎల్ కంపెనీ టెక్ బి ప్రోగ్రాం పై విద్యార్థులు,తల్లిదండ్రులు అవగాహన కార్యక్రమం డిఆర్డిఏ,ఏపి స్కిల్ డెవల ప్మెంట్ ట్రైనింగ్ శాఖ లతో కలసి హెచ్.సి.ఎల్ టెక్ బి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడాలనుకుంటారని, ఐటీ రంగంలో స్థిరపడాలనుకునే వారు అతి తక్కువ ఖర్చుతో హెచ్ సి ఎల్ కంపెనీ వారి ద్వారా ట్రైనింగ్ పొంది ఉద్యోగాలను పొందవచ్చునని తెలిపారు. హెచ్సిఎల్ కంపెనీలో ప్రవేశాల కొరకు వారు నిర్వహించే వ్రాత పరీక్షల ద్వారా అర్హత పొంది, ఒక సంవత్సరం ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అనంతరం నేరుగా ఐటి ఉద్యోగాలను సంపాదించుకోవచ్చునన్నారు. అతి తక్కువ ఖర్చుతో యువతకు ఉద్యోగ కల్పన ద్వారా నిరుద్యోగ సమస్యను తీర్చవచ్చని తెలిపారు. ఇందులో ఒక నెల ప్రత్యక్షంగా ట్రైనింగ్ క్లాస్ లు, 5 నెలలు వర్చ్యువల్ క్లాస్ ల ద్వారా మొత్తం 6 నెలలు ట్రైనింగ్ అనంతరం 6 నెలల ఇంటర్న్ షిప్ పూర్తి చేయవలసి ఉంటుందని, ట్రైనింగ్ అనంతరం హెచ్ సి ఎల్ ఉద్యోగస్తులుగా కొనసాగవచ్చని తెలిపారు. ఉద్యోగం చేసుకుంటూ హెచ్ సి ఎల్ కంపెనీ వారితో టై అప్ బిట్స్ పిలానీ, శస్త్ర యూనివర్సిటీ, ఐఐఎం నాగపూర్, కె ఎల్ యూనివర్సిటీ, అమిటి యూనివర్సిటీ ల యందు ఇంజినీరింగ్, డిగ్రీ కోర్స్ లకు చేసేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొదటి విడతగా 200 మంది విద్యార్థులకు ఈ అవకాశం ఇవ్వడం జరుగుతుందని, ఈ ప్రక్రియ ప్రతి 6 నెలలకు ఒకసారి పునరావృతం అవుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యందు 2021-22, 2022-23 విద్యా సంవత్సరాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిపి వచ్చే వారంలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకు ప్రతి కళాశాల నుండి కనీసం 8 నుండి 10 మంది విద్యార్థులను ఎంపిక చేయవలసినదిగా తెలిపారు. ఈ విద్యార్థులకు అర్హత పరీక్షలు నిర్వహించి అందులో 200 మందిని ఎంపిక చేసి ట్రైనింగ్ కు పంపడం జరుగుతుందని, హెచ్ సి ఎల్ టెక్ ప్రోగ్రాం సంబంధించి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా అవసరమైన అవగాహన పెంచుకునేందుకు ఈ కార్యక్రమం ను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమం లో డిఆర్డిఏ పిడి తులసి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖర్ రెడ్డి, డిఈఓ విజయేంద్ర రావ్, ఆర్ఐఓ రమేష్, డిఐఈఓ దయానంద రాజు, సోషల్ వెల్ ఫేర్, బిసి వెల్ఫేర్ డిడిలు రాజ్య లక్ష్మి, రబ్బానీ బాష, సెట్విన్ సిఈఓ మురళికృష్ణ, హెచ్ సి ఎల్ డైరెక్టర్ సుందర రామన్, హెచ్సిఎల్ సౌత్ జోన్ అధినేత రాజేష్, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల, కె జి బి వి కళాశాలల ప్రిన్సిపాల్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర –చిత్తూరు : మున్సిపల్ పారిశుద్ధ్యం ఔట్సోర్సింగ్ ,కాంట్రాక్ట్ ,ఇంజనీరింగ్ కార్మికులను పర్మనెంట్ చేయడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని,ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమాళ్ళ సుబ్బరాయుడు ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ చిత్తూరు జిల్లా సమావేశం బుధవారం చిత్తూరు గుర్రప్ప నాయుడు పార్కులో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జోరుపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్రలో మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఇంజనీరింగ్ కార్మికులను ఉద్దేశించి నేను అధికారంలోకి వస్తే పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికులను, ఔట్సోర్సింగ్ కార్మికులను, ఇంజనీరింగ్ కార్మికులను పర్మనెంట్ చేస్తానని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను, ఇంజనీరింగ్ కార్మికులను పర్మనెంట్ చేయడంలో ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని తీవ్రంగా విమర్శించారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతు నగరాలను పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్న పారిశుద్ధ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ఇటు ప్రభుత్వం అటు సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం శోచనీయమన్నారు. చిత్తూరు నగరపాలక సంస్థ విభాగం లో పనిచేస్తున్న కార్మికులకు యూనిఫారం, చెప్పులు, పనిముట్లు ,గుర్తింపు కార్డులు, మంజూరు చేయడంలో అధికారులు కాలయాపన చేయడం తగదన్నారు. చిత్తూరు నగరపాలక సంస్థ లో ఔట్సోర్సింగ్ కార్మికులకు వ్యత్యాసం జీతం చెల్లించడం రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా చెల్లించడం సబబు కాదని ఎద్దేవా చేశారు. చిత్తూరు నగరపాలక సంస్థ కు ఐ ఏ ఎస్ హెూదా కలిగిన అధికారిని కమిషనర్ గా నియమించాలని, కార్పొరేషన్ కు తగ్గట్టు అన్ని విభాగాల్లో అధికారులను,శాఖలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పర్మినెంట్ కార్మికులకు జి పి ఎఫ్ అకౌంట్ ను ఓపెన్ చేయాలని, సరెండర్ లీవ్ ఎన్ కే సిమెంట్ చెల్లించాలని, మరణించిన మరణించిన కార్మికుల కుటుంబంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు సమావేశంలో చిత్తూరు జిల్లా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్ .శ్రీరాములు, ఏఐటీయూసీ చిత్తూరు జిల్లా కార్యదర్శి టి . కోదండయ్య, నాయకులు గోపీనాథ్, మణి, దాసరి చంద్ర ,రఘు, చిత్తూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసు, జయశంకర్, సురేష్, వినాయక, ఈశ్వర, నగిరి మున్సిపాలిటీ నుండి మురళి, పలమనేరు నుండి వెంకటరామయ్య, సురేష్ పుంగనూరు నుండి రెడ్డి ప్రకాష్, నారాయణ, సుకన్య, చిత్ర తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆల్ ఇండియా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన పి సుబ్బరాయుడు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన జయ రామచంద్రయ్యను ఏఐటియుసి జిల్లా కార్యదర్శి టి కోదండయ్య కార్మికులు సన్మానం చేశారు.

అర్హులకు జగనన్న సంక్షేమ పథకాలు అందుకోవాలన్నదే జగనన్న సురక్ష పథకం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర – వి. కోట: రాష్ట్రంలో ప్రతి ఒక్క అర్హుడు అర్హురాలు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుకోవాలనే సదుద్దేశ్యమే జగనన్న సురక్ష పథకమని స్థానిక శాసనసభ్యులు ఎన్. వెంకటేగౌడ అన్నారు. బుధవారం మండల పర్యటనలో భాగంగా మిట్టూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేశాక 99 శాతం పూర్తి చేసి వైకాపా ప్రభుత్వం ఘనతను చాటుకున్నారన్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు చేపడుతున్న గడప గడపకూ కార్యక్రమంలో ఎదురౌతున్న చిన్న చిన్న సమస్యలు బియ్యం కార్డులు ఉండి కూడా కొంత మంది సంక్షేమ పథకాలకు దూరమౌతున్నామని అలాగే మండల, సచివాలయంలో కొన్ని సర్టిఫికెట్లు పొందడానికి ఏర్పడుతున్న అవాంతరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి తెలియజేయడం జరిగిందని దీంతో జూలై ఒకటో తేదీ నుండి ముప్పై ఒకటో తేదీ వరకు కేవలం ముప్పై రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల యాభై వేల మంది గ్రామ వాలంటరీలు, లక్షా యాభై వేల మంది సచివాలయ సిబ్బంది, 3000 వేల మంది మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు, ఇతర సర్టిఫికెట్లు పొందడానికి కలుగుతున్న అవాంతరాలు గుర్తించి అప్పటికప్పడే దరఖాస్తులు పూర్తి చేసి సమస్యలు పరిష్కారం చేయడమే ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జూలై ఒకటి నుండి ప్రతి ఇంటికి వాలంటరీలు, గృహసారధులు, సచివాలయ సిబ్బంది వస్తారని సమస్యలు వారికి విన్నవిస్తే పూర్తిగా ఉచితం గా మీకు కావాల్సిన సేవలు కేవలం ముప్పై రోజుల్లో అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక వేళ బియ్యం కార్డులు ఉండి కూడా సంక్షేమ పథకాలు అందకపోవడానికి కారణం ఆ కుటుంబం లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు ఉండొచ్చు, లేదా ఆ కుటుంబం లో ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లించే వారు ఉండొచ్చు లేదా రైతులే అయినా భూములు ఎక్కువ గా ఉండే భూ స్వాములు గా ఉండటం లాంటి కారణాల వల్ల రాక పోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కె. యువరాజ్, వైస్ ఎంపిపిలు లక్ష్మన్ రెడ్డి, డా, తమీం ఖాన్, మండల పార్టీ కన్వీనర్ బాలగురునాద్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు, పలమనేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కనుమరుకానున్న చిత్తూరు సహకార డెయిరీ

వ్యవస్థాపక నేత విగ్రహం తొలగింపు-మండిపడుతున్న పాల రైతులు

విశాలాంధ్ర –చిత్తూరు: చిత్తూరు సహకార డెయిరీ కనుమరుకానున్నది. జిల్లాలో పాడి రైతుల అభ్యున్నతి కోసం 1978లో ఈ సహకార డే యిరిని ఏర్పాటు చేశారు. ఈ డెయిరీ ఏర్పాట్లు లో ఎన్ పి వీరరాఘవ నాయుడు విశేష కృషి చేశారు. ఆయన కష్టాన్ని గుర్తించిన పాడి రైతులు తమ వాటా ధనములో కొంత వెచ్చించి సహకార డేయిరి ప్రాంగణంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేశారు . ప్రారంభ దిశలో రోజుకు సుమారు రెండు లక్షల లీటర్ల పాల సేకరణ చేస్తూ అనంతకాలంలోనే దేశంలోనే ఈ డెయిరీకి ప్రత్యేక గుర్తింపు దక్కింది. జిల్లాలో పాడి రైతులకు కామధేనువుగా ఉంటూ వచ్చింది. అనంతరం ప్రైవేట్ డెయిరీల ఏర్పాటు యూనియన్ గొడవలు తదితర కారణాలతో పాల సేకరణ క్రమేణా తగ్గుతూ వచ్చింది. దీంతో ఆదాయం తగ్గి నిర్వహణ భాగం పెరిగింది .కారణంగా ఈ డెయిరీని మూసివేయాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా తాను అధికారంలోకి వస్తే తిరిగి డెయిరీని తెరిపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అయితే అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఈ డెయిరీని పునః ప్రారంభించక ఏకంగా అమూల్ సంస్థకు అప్ప చెప్పాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెల నాలుగో తేదీన ఈ డెయిరీ ప్రాంగణంలో అమూల్ డేయిరి ఏర్పాటుకు భూమి పూజ చేయమన్నారు. ఇందుకోసం అధికారం సహకార డేయిరి ప్రాంగణాన్ని శుభ్రం చేస్తూ ఉన్న శిలాఫలకం తో పాటు వ్యవస్థాపక నేత వీర రాఘవుల నాయుడు విగ్రహాన్ని తొలగించారు. దీన్ని పాడి రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారుల తీరు పట్ల వీర రాఘవ నాయుడు కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా దివంగత నేత వీర రాఘవ నాయుడు కుమారుడు వెంకట్ విలేకరులతో మాట్లాడుతూ పాడి రైతుల కోసం ఎన్నో వ్యయ ప్రయాసలు కూర్చి ఈ డేయిరి ఏర్పాటు చేయడం జరిగిందని. స్వయంగా రైతులే చందాల ద్వారా తన తండ్రి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని. అయితే అధికారులు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విగ్రహాన్ని తొలగించడం దారుణమని, వెంటనే తొలగించిన విగ్రహాన్ని తిరిగి యథాస్థితిలో ఉంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనకు శ్రీకారం చుట్టూతామని హెచ్చరించారు. జిల్లాలో ప్రత్యక్షంగా పరోక్షంగా ఎందరికో ఉపాధించిన ఈ సహకార డేయిరి కనుమరుగు కావడాన్ని జిల్లా వాసులు జీవించుకోలేకపోతున్నారు అధికారుల తీరు పట్ల మండిపడుతున్నారు.

అందరికీ విద్యా కానుక అందించినట్లే జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రికగ: మండలంలోని విద్యార్థులు కు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా కానుక కింద ప్రయోజనం పొందాలని భావించే వారికి కొన్ని అర్హతలు కలిగి వారికి విద్యా కానుక అందరికీ అందినట్లే కదా.. జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ ఆరా తీశారు, మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో బుధవారం ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ ఈ పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలులో ఉన్నది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థిని విద్యార్థికి వర్తిస్తుంది. ప్రతి విద్యార్థి కచ్చితంగా ప్రభుత్వం అందించిన సమాన దుస్తులు వేసుకొని వచ్చేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు, మధ్యాహ్నం భోజనం వేళలో మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు, మండలంలో జరుగుతున్న రెండో విడత నాడు నేడు పనులు వేగవంతం జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు,మండల విద్యాశాఖ అధికారులు కే రవీంద్రనాథ్, ఆవల మునిసుబ్రహ్మణ్యం, విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ముళ్ళ పొదల్లో పురిటి బిడ్డ

విశాలాంధ్ర – బంగారుపాళ్యం: భూమ్మీద కొచ్చి రెండు మూడు రోజులు కూడా కానీ అభం శుభం తెలియని పురిటి బిడ్డను గుర్తుతెలియని వ్యక్తులు ముళ్ళపొదల్లో విసిరి పారేసిన సంఘటన బంగారుపాళ్యం మండలంలోని బలిజపల్లి చెరువు వద్ద బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బలిజపల్లి చెరువు సమీపంలోని మూల పొదల్లో నుండి పురిటి బిడ్డ ఏడుపులు విన్న స్థానికులు అక్కడికి వెళ్లి చూడగా బిడ్డ చుట్టూ చీమల చేరి దయనీయ స్థితిలో ఏడుస్తున్న పసికందును చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఐసిడిఎస్ సిబ్బంది పొదలలో ఉన్న బాలుడిని తీసుకొని 108 వాహనం ద్వారా బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు బిడ్డను చీమలు కరవడంతో శరీరం కందిపోవడం వలన మెరుగైన వైద్య చికిత్స కోసం చిత్తూరులోని చిన్న పిల్లల ఆసుపత్రికి తరలించారు. కాగా జన్మించి రెండు మూడు రోజులైనా కానీ పసికందును ఇలా ముళ్ళ పొదలలో పారవేయడాన్ని చూసిన పలువురు కంటతడి పెట్టుకున్నారు. ప్రస్తుతం బాలుడ్ని ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణలో వైద్యం అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆకట్టుకున్న మాన సంరక్షణ నాటకం

విశాలాంధ్ర – పాలసముద్రం : మండలంలోని కేజే పురంలో వెలసిన శ్రీ ద్రౌపతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా బుధవారం నాడు ద్రౌపతి మాన సంరక్షణ నాటకం ప్రజలను ఎంతో ఆకట్టుకున్నది ఇందులో దుర్యోధని పాత్రలో చంద్రబాబు ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం అభిషేకాలు పూజలు నిర్వహించారు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ఎంతో సుందరంగా అలంకరించారు ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

బాబు రమేష్ చేసిన సేవలు మరువలేనిది

విశాలాంధ్ర – చౌడేపల్లి : మేకల చిన్నేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని నీరజ అధ్యక్షతన ఇటీవల ఎనిమిది సంవత్సరాల కాలం పాటు పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు బాబు రమేష్ కు వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగమల్లిక, పద్మజ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పాఠశాలకు బాబు రమేష్ చేసిన సేవలు మరువలేవని కొనియాడమైనది. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వి. విశ్వనాథరెడ్డి బాబు రమేష్ సేవలను గుర్తు చేయడమైనది. ఈ పాఠశాల ఉపాధ్యాయిని అమృత మరియు గ్రామస్తులు చెంగల్రెడ్డి ,బాలకృష్ణం రాజు, నారాయణరాజు, యోగానంద నాగభూషణం వెంకటరమణ మరియు ఎస్ టి యు అధ్యక్షులు లింగమూర్తి, సుధాకర్ నాయుడు, శివరాత్రి వీరభద్రయ్య, పురుషోత్తం, యుటిఎఫ్ నాయకులు శంకర మురళి, హరి వివిధ పాఠశాల ఉపాధ్యాయులు బాబు రెడ్డి, సుజాత, హిమబిందు, గోవిందు, తదితరులు ఘనంగా సన్మానించి సత్కరించడమైనది.

పాఠశాల భవనంలో భూమి పూజ కార్యక్రమం

విశాలాంధ్ర – కార్వేటినగరం : కార్వేటినగరంలోని వేణుగోపాలస్వామి ఆలయం సమీపంలో నూతనంగా శ్రీ సరస్వతి శిశు విద్యా మందిరం (ఇంగ్లీష్ మీడియం) ఫౌండేషన్ స్కూల్ క్లాస్ నర్సరీ నుండి,1 తరగతి వరకు క్లాసులో 15.07.2023 ప్రారంభమవుతుందన్నారు ఈ పాఠశాల విద్య భారతీయ అఖిల భారత శిక్ష సంస్థ ఢిల్లీకి అనుబంధం, విద్యా భారతి దేశవ్యాప్తంగా 25 వేల పాఠశాలలో 34 లక్షల మంది విద్యార్థులకు జాతీయ విద్యను అందిస్తూ బాల బాలిక సమగ్ర వికాసానికి కృషి చేస్తుందని రాయలసీమ జిన్ అకాడమిక్ ఇంచార్జ్ వెంకట సంజీవయ్య, రాజశేఖర్,యువరాజ్, విజయ్ కుమార్ పిళ్ళై, ప్రసాద్ పాల్గొన్నారు.వివరాలకు ప్రధానాచార్యులు 9100631469 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

ఘనంగా ఉపాధ్యాయుల వీడ్కోలు

విశాలాంధ్ర – సోమల : సోమల మండల పరిధిలో గల నంజంపేటజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న దామోదర్ , ఖాదర్ వల్లి , విజయలక్ష్మి , అరుణ కుమారి, చంద్రకళ వీరికి పాఠశాల తరపున బహుమతులు ఇచ్చి గౌరవించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ తరపున శ్రీకాంత్ రెడ్డి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను శాలువా , మెమెంటోళ్ళ తో సత్కరించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుసుమాంబ మాట్లాడుతూ బదిలీపై వెళ్లినవారు పాఠశాలకు కచ్చితంగా లోటు అని చెబుతూ చిరుకానుకతో ఉపాధ్యాయులను పాఠశాల తరపున గౌరవించిసత్కరించారు.

యస్వీయూ విసిచే ఆచార్యులకు సత్కారం

విశాలాంధ్ర-తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మూడు దశాబ్దాలపాటు ఆచార్యకత్వ బాధ్యతలు నిర్వర్తించిన ఆచార్యులను ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ ఘనంగా సత్కరించారు.సివిల్ ఇంజనీరింగ్ ఆచార్యులు ప్రదీప్ కుమార్, బాటనీశాఖ ఆచార్యులు సావిత్రమ్మ, కంప్యూటర్ సైన్స్ ఆచార్యులు రామకృష్ణయ్య , కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఆచార్యులు వెంకటసుబ్బారెడ్డి, ఏఆర్ఐ విభాగ ఆచార్యులు సురేంద్ర రెడ్డి లను అధికారులు యస్వీయూ సెనేట్ హాల్లో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రిజిస్ట్రార్ చంద్రయ్య ,అధ్యాపకులు,అధ్యాపకేతరసిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ

విశాలాంధ్ర - రామచంద్రాపురం : తిరుపతి రూరల్ ముత్యాల రెడ్డి పల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ శోభనాద్రి జన్మదినం సందర్భంగా రామచంద్రాపురం మండలం ఎన్ ఆర్ కమ్మపల్లి పడమర హరిజనవాడలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యా ర్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా శోభనాద్రి మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులకు తను చేసిన ఈ చిన్న సాయం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు కూడా చక్కగా చదువుకొని చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సుగుణ, వైసిపి నాయకులు నాదెండ్ల గోపి చౌదరి విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవాణి స్కీం సొమ్ము జగన్ ఖజానాకెలుతొందా

శ్వేత పత్రం క్లీన్ చిట్‌గా విడుదల చేయాలి: టిడిపి

విశాలాంధ్ర -తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి దర్శనాలకు సంబంధించిన శ్రీవాణి ట్రస్ట్ స్కీం సొమ్ము, సాక్షాత్తు పాలక పార్టీ వైసీపీ ఖజానాకు వెళుతొందా అని తెలుగుదేశం పార్టీ స్థానిక నగర కమిటీ అనుమానం వ్యక్తం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలుగు తమ్ముళ్లు మహేష్‌యాదవ్ , మునిశేఖర్ రాయల్ , ఆముదాలతులసిరామ్ , రామ్మూర్తి రాయల్ , జ్యోతి కుమార్, ప్రకాష్ ,గోవిందాచారి జ్ఞాన శేఖర్ లు మాట్లాడుతూ... శ్రీవాణి ట్రస్ట్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని , తమతో పాటు ప్రతిపక్షాలు డిమాండ్‌చేస్తే ,టీటీడీ రిలీజ్‌చేసిన శ్వేతపత్రంలో వాస్తవాలులేవన్నారు. వాస్తవంగా ఆన్లైన్‌లో ఎంతమంది, ఆఫ్లైన్ లో ఎం దరు భక్తులు శ్రీవారిని దర్శనం చేసుకున్నారని ,సంబంధిత 850 కోట్ల నిధుల పై క్లీన్‌చిట్‌గా శ్వేతపత్రం విడుదల చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు.

కాటమ్మ కర్మక్రియల్లో బొల్లినేని జగన్నాథంనాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం ఇనగలూరు గ్రామంలో బుధవారం నిర్వహించిన పెళ్లూరు కాటమ్మ కర్మ క్రియల్లో ప్రముఖ సంఘ సేవకులు, జేకే స్టీల్ అధినేత, రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథంనాయుడు పాల్గొన్నారు. పెళ్లూరు కాటమ్మ చిత్రప టానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కాటమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కోరుకున్నారు. అదేవిధంగా కాటమ్మ కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దామినేటి ముదిరెడ్డి, కార్తీక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ల వద్ద ఆందోళనలను జయప్రదంచేయండి :సిపిఐ

విశాలాంధ్ర - రేణిగుంట : ఈనెల 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పెంచిన విద్యుత్ చార్జీలు, అప్రకటిత కరెంట్ కోతలు ఎత్తివేయాలని ట్రూ అఫ్ చార్జెస్ పేరుతో విద్యుత్ చార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ తిరుపతి జిల్లా వ్యాప్తంగా అన్నిమండల కేంద్రాలలో సబ్ స్టేషన్ల ముందు చేపట్టనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా నాయకుడు తులసి రాజన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని రెండు వందల యూనిట్ల లోపు వారందరికీ ఉచిత విద్యుత్ అందిస్తామని నమ్మబలికిన జగన్ సర్కార్ నాలుగు సంవత్స రాలలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ. 20 వేల కోట్ల భారా న్ని ప్రజలపై మోపింది అన్నారు. ఇటీవల విద్యుత్ చార్జీలు ఇబ్బడి ముబ్బడిగా వస్తున్నాయని ప్రజల వాపోతున్నారన్నారు. రాష్ట్రంలో దాదా పు రూ. 1.89 లక్షల మంది వినియోగ దారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల బిగింపు పేరుతో రూ. 13.500 కోట్ల వృధా ఖర్చును రాష్ట్ర ప్రజలపై మోపుతోందని తెలిపారు. మరోమారు కరెంట్ చార్జీలు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతుందని, ఈ అన్యాయాన్ని ప్రజలు అందరు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని తెలిపారు. కావున ఈ నెల 30 న సబ్ స్టేషన్ల వద్ద నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ, అలాగే తిరుపతిలో ఉన్నటువంటి సీఎండీ కార్యాలయం వద్ద ఆందోళన చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

పూర్ణాహుతితో ముగిసిన వారాహి నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : తిరుపతి జిల్లా రామచంద్రిపురం మండలం రాయలచెరువు కట్ట సమీపంలో వెలసిన శ్రీశక్తి పీఠంలో శ్రీవారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు బుధవారం పూర్ణాహుతితో ముగిసాయి. చివరి రోజు వారాహిని అమ్మవారిని సుప్రభాత సేవతో మేలుకొలుపి పాలుపెరుగు వెన్న నెయ్యి తేనె వివిధ రకాల సుగంధ ద్రవ్యములతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకరణ అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ప్రాంగణంలో 108 విశిష్ట ద్రవ్య ములతో శ్రీ వారాహి మంత్ర హెూమ మహా పూర్ణాహుతి చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు తీర్థప్రసాదాలనుఅందజేసిఆలయప్రాంగణంలోఅన్నదానకార్యక్రమం నిర్వహించారు.

30న విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ

జిల్లా వ్యాప్తంగా సబ్ స్టేషన్ల ముందు ఆందోళనలు

------ సిపిఐ,సిపిఎం జిల్లా కార్యదర్శులు పి.మురళి, వందవాసి నాగరాజు పిలుపు ------

విశాలాంధ్ర-తిరుపతి : ఈనెల 30వ తేదీన అనగా శుక్రవారం రోజున రాష్ట్రవ్యా ప్తంగా పెంచిన కరెంట్ చార్జీలు అప్రకటిత కరెంట్ కోతలు ఎత్తివేయాలని ట్రూఆఫ్‌చార్జెస్ పేరుతో విద్యుత్ చార్జీలు పెంచడాన్ని నిరసి స్తూ తిరుపతి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో సబ్‌స్టేషన్ల ముందు నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని సిపిఐ జిల్లాకార్యదర్శి. పి.మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసినాగరాజు బుధవారం ఓప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని రెండు వందల యూనిట్లలోపు వారందరికీ ఉచిత విద్యుత్ అందిస్తామని నమ్మబలికిన జగన్ సర్కార్ నాలుగు ఏండ్లలో ఏడు సార్లు విద్యుత్‌చార్జీలు పెంచి 20వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపింది అన్నారు. ఇటీవల విద్యుత్ చార్జీలు ఇబ్బడి ముబ్బడిగా వస్తున్నాయని ప్రజల వాపోతున్నారు అన్నారు. రాష్ట్రంలో దాదాపు 1.89 లక్షల.(ఒకకోటిఎనబైతొమ్మిది లక్షల) మంది వినియోగ దారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల బిగింపు పేరుతో 13.500కోట్ల వృధా ఖర్చుకు.రాష్ట్రప్రజలపై మరోమారు కరెంట్ చార్జీలు పెంచడానికి రాష్ట్రప్రభుత్వం సన్నద్ధం అవుతుందని దీన్ని ప్రజలు అందరు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని తెలిపారు. కావున ఈ నెల 30 సబ్‌స్టేషన్ల వద్ద నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ అలాగే తిరుపతిలో ఉన్నటువంటి సీఎండీ కార్యాలయం వద్ద ఆందోళన చేయాలని పిలుపు నిచ్చారు.

విద్యతోనే అసమానతలు దూరం : ఎమ్మెల్యే

పేద విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి : కలెక్టర్

విశాలాంధ్ర - గూడూరు : విద్యతోనే సమాజంలో అసమానతలు దూరం అవుతాయని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి అనేక పథకాలు అందిస్తున్నారని వాటిని సత్యంయోగం చేసుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వరప్ర సాద్‌రావు వెల్లడించారు. గూడూరు పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జగనన్న అమ్మఒడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట్ రమణారెడ్డి, ఎమ్మెల్సీలు మేరిగ మురళి, బల్లి కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమనన్నారు. విద్య ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించి తాను కలెక్టర్ స్థాయికి విద్యతోనే అయ్యామని గుర్తు చేశారు. ఎవరికి రానటువంటి ఆలోచనలతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు అందుబాటులో ఉన్నా యన్నారు. క్వాలిఫైడ్ టీచర్లు విద్యను బోధి స్తారన్నారు. విద్యార్థులకు కావాల్సిన యూనిఫాంలు నోటు పుస్తకాలు ఉచితంగా అందిస్తు న్నారని తెలిపారు. వీటన్నింటిని వినియోగించుకొని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లా డుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని గుర్తించి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను పనులకు పంపించకుండా పాఠశాలలకు పందించాలని కోరారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశా లలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నారని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఎమ్మెల్సీలు మేరిగ మురళి, బల్లి కళ్యాణ్ మాట్లాడుతూ విద్యారంగంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ఇంతవరకు ఎవరు తీసుకు రాలేద న్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఆయన కోరికను విద్యార్థులు బాగా చదివి నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎం. సూర్య నారాయణ రెడ్డి, డీఈఓ శేఖర్, డిప్యూటీ డిఈఓ శివ ప్రకాష్ రెడ్డి, ఎంఈఓ దేవరాజులు రెడ్డి, వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు బత్తిని విజయకుమార్, అన్నం మురళి, సుబ్రమణ్యం, గోపాల్ యాదవ్, అజీజ్ ఖాన్, అల్తాఫ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న తోట సాయి నాథ్ మంగళవారం తన మాతృ శాఖ అయిన కో-ఆపరేటివ్ సొసైటీకి బదిలీ అయ్యారు. ఏడాది పాటు ఆయన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన స్థానంలో బుధవారం విజయవాడ సీడీఎంఏ నుండి మున్సిపల్ కమిషనర్ గా మిటికిరి వెంకటేశ్వర్లు గూడూరులో బాధ్యతలు స్వీకరించారు. గతంలో వైజాగ్ కార్పొరేషన్ జోన్ 3 కమిషనర్ గా, డోన్ కమిషనర్ గా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణంలో పారిశుధ్య మెరుగుకు చర్యలు తీసుకుంటామన్నారు. పారిశుధ్య మెరుగుకు ప్రజల సహకారం అవసరమన్నారు.ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదన్నారు. ముఖ్యంగా కాలువల్లో ఎక్కడ చూసినా వ్యర్థాలు పడేసి ఉండడం గమనించానన్నారు. ప్రజలు అవగాహన రాహిత్యం పారిశుద్ధ్య సమస్యకు ప్రధాన కారణమన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. పారిశుద్ధ్య మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గూడూరు పట్టణం, ఈ ప్రాంత సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు.

30న విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద ధర్నా : సీపీఐ,సీపీఎం

విశాలాంధ్ర - గూడూరు : ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై దోపిడీకి వ్యతిరే కంగా విద్యుత్ సబ్ స్టేషన్‌ల వద్ద ఈనెల 30వ తేదీన జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని వామ పక్షాలు పిలుపు నిచ్చారు. బుధవారం గూడూరు పట్టణంలో వామపక్షాల ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన కూడ ళ్లలో, బట్టల దుకాణాలు, కిరాణా షాపుల్లో, ప్రజలు నివాసాలు ఉండే ప్రాంతాలలో కరపత్రాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లుల పలు రకాల చార్జీల పేరుతో ప్రజల నుండి అధిక మొత్తాలు వసూలు చేస్తుండడం వంటి పలురకాల సమస్యలను దుకాణదారుల దృష్టికి తీసుకొచ్చారు. గడిచిపోయిన సంవత్సరాల బిల్లులు కూడా కలుపుతూ ప్రజలపై భారాలు మోపుతూ ఇబ్బందులకు గురి చేయడం దారుణమన్నారు. పలు సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 30వ తేదీన జరగనున్న విద్యుత్ సబ్ స్టేషన్ ల వద్ద ధర్నాను విజయవంతం చేయాలని ప్రజలకు, వ్యాపారస్తులకు, పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో గూడూరు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, పట్టణ కార్యదర్శి షేక్. కాలేషా, సీపీఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, బి. గోపీనాథ్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్య దర్శి ఎంబేటి చంద్రయ్య, సిఐ టియు నాయకులు బివి. రమణయ్య,కేవీపీఎస్‌నాయకులుఅడపాలప్రసాద్,ఎస్.సురేష్,బి.చంద్రయ్య,నాయకులుపాల్గొన్నారు.

అధిక ఫీజుల వసూలపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఏబీవీపీ

విశాలాంధ్ర - గూడూరు :గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో ఉన్న శ్రీచైత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఏబీవీపీ నాయకులు బుధవారం ఆస్కూల్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు చిన్న మాట్లాడుతూ గూడూరు శ్రీ చైతన్య పాఠశాలలో అధిక ఫీజులు, పుస్తకాల అమ్మకాలు, యూనిఫామ్ అమ్మకాలతో జోరుగా వ్యాపారం సాగు తోందన్నారు. విద్యాశాఖ అధికారులుపట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గూడూరు పట్టణంలో పదో తరగతిలో మేమే ఫస్ట్ మా పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తా మంటూ సమాధానం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 9వ తరగతి విద్యార్థికి రూ. 10,000 పుస్తకాలు, పదో తరగతి విద్యార్థులకు 13 వేల రూపాయలు, ఎల్కేజీ పిల్లలకు, ఒకటవ తరగతి పిల్ల లకు 6000 రూపాయల వంతున పుస్తకాలను విక్రయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పుస్తకాల అమ్మకాలు చేస్తూ యూనిఫాంలో అమ్మకాలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు ఎందుకు చూసి చూడనట్టు ఉంటున్నారని ప్రశ్నించారు. గూడూరు పట్టణంలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలన్నీ దాదాపు ఇదే ధోరణిలో పుస్తకాల అమ్మకాలు అధిక ఫీజులు చేస్తుంటే కనీస పర్యవేక్షణ కొరవ డిందన్నారు. వెంటనే శ్రీ చైతన్య పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు, పుస్తకాల అమ్మకాలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు చిన్న, జై కృష్ణ, చైతన్య ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సురుటుపల్లి ఆలయాన్ని సందర్శించిన దాత కృపాకామాక్షి

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయాన్ని తిరుపతి ప్రాణ యోగ ఆశ్రమం నిర్వా హకులు దాత కృపాకామాక్షి బుధవారం సందర్శించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి,కార్య నిర్వహణ అధికారి కోటి రామచంద్రారెడ్డి వెంట రాగా దాత కృపా కామాక్షి తొలత శ్రీమరగదాబిక వాల్మీకేశ్వర స్వామి వారిని దర్శిం చుకుని పూజలు నిర్వ హించారు. అనంతరం దాంపత్య సమేత దక్షిణా మూర్తిని సందర్శించి పూజలు చేశారు.తదనంతరం శ్రీపల్లి కొండేశ్వర స్వామి వారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. అనంతరం నందీశ్వరునికి పూజలు చేశారు.ఈ నేప థ్యంలో నందిమం డపంలోఆలయ అర్చకులు సతీష్ శర్మ, రుద్రమూర్తి తదితరులు వేదమంత్రో చ్ఛారణాల మధ్య దాత కృపకామాక్షిని ఆశీర్వదించారు.అనంతరం ధర్మకర్తల మండల చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి దాత కృపాకామాక్షికి తీర్థ ప్రసాదాలను అందించారు.కాగా ఆల యంలో దిగ్విజయంగా నడుస్తున్న అన్నదాన పథకానికి ఇటీవల కృపా కామాక్షి తండ్రి శ్రీసి.కైలాష్ ఒక లక్ష రూపాయలను విరాళంగా అందించినట్టు దేవాదాయ శాఖ అధికారులు పేర్కొన్నారు.

వారపు సంత పునప్రారంభించడం సంతోషకరం

కూరగాయలు, నిత్యావసర సరుకులు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి
- మార్కెట్ కమిటి సభ్యులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : కరోనా సమయంలో నిలిపి వేసిన శ్రీకాళహస్తి వారపు సంత మళ్లీ పునః ప్రారంభించడం సంతోషకరమని మార్కెట్ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ యార్డ్ నందు వారపు సంత పునప్రారంభానికి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్ఞానంబవారిమధు రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ సభ్యులతో కలసి విలేకరుల సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జ్ఞానంబవారిమధు రెడ్డి మాట్లాడుతూ గతంలో నిర్వహిస్తున్న శ్రీకాళ హస్తిలో శుక్రవారపుసంత కరోనా సమయంలో నిలిపివేశారని, శ్రీకాళ హస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో మార్కెట్ కమిటీ నందు తాను చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం,శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి పట్టణంలో ప్రజలకు నిత్యవసరసరుకులు తక్కువ ధరకు లభించేవిధంగా మండలంలోని చుట్టుపక్కల రైతులతో తాను తన కమిటీ సభ్యులు మాట్లాడి శుక్రవారపు మన ప్రారంభం అయ్యేవిధంగా కార్యాచరణ చేపట్టామని తెలిపారు. ఈ నెల 30 శుక్రవారపు సంత మార్కెట్ కమిటీ ఎదురుగాఉన్న ఖాళీస్థలం నందు నిర్వహించే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని, ఈ శుక్రవారపు సంతలో ప్రజలు కూరగా యలు, నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడంచే, అటు రైతులు ఇటు ప్రజలు లబ్ధి పొందుతారని, ప్రజలు ఈ వారపు సంతలో పాల్గొని రైతులచే అతి తక్కువ ధరకు అమ్మబడుతున్న కూరగాయలు నిత్యవసర సరుకులు కొనుగోలు చేయవలసిందిగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ లకమనేని కృష్ణ, కందాటి రఘు కేశవ రెడ్డి, కళత్తూరు మునిరాజా,రామానాయుడు,సుబ్రహ్మణ్యంయాదవ్‌కమిటీసభ్యులుపాల్గొన్నారు.

సురుటుపల్లి ఆలయ హుండీ ఆదాయం 450,000 రూపాయలు

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లి కొండేశ్వర స్వామి ఆలయానికి హుండీ లెక్కింపు ద్వారా 4500005 రూపాయలు ఆదాయం వచ్చింది. బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి డివిజన్ దేవాదాయ శాఖ అధికారి పనిరాజాసయన, ఆలయ కార్యనిర్వహణ అధికారి కోటి రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగినది. ఆలయాన్ని సందర్శించే భక్తులు హుండీలో వేసిన కానుకలను ఆలయ సిబ్బంది లెక్కించడం జరిగింది. ఇందులో భాగంగా 60 రోజులకు గాను హుండీ ద్వారా రు.4,50,005 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్టు ఈ సంద ర్భంగా ధర్మకర్తల మండల చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆనంద్, మునివేలు,మంజుల ఉమాపతి మరియు ఆలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

వేడుకగా సామూహిక అక్షరాభ్యాసం

చిన్నారులతో ఓనమాలు దిద్దించిన మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : సరస్వతీ నమస్తుభ్యమ ంటూ..చదువుల తల్లిని చంద్రగిరి వైఎస్‌ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రార్థించారు. బుధవారం శోభ కృత నామ సంవత్సరం.. ఆషాఢ మాసం.. శుక్ల పక్షం సందర్భంగా తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటే శ్వర స్వామి ఆలయంలో వేడుకగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.అంతకుముందు పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన మో హిత్ రెడ్డి,తల్లి లక్ష్మీ పిల్లలు చేత తొలి అక్షరాలు రాయిం చారు.ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సాంప్రదాయం ప్రకారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి చదువుల తల్లి కటాక్షం మెండుగా ఉండాలని ప్రార్థిస్తామన్నారు .పిల్లలు తమ జీవితంలో ఉన్నత చదువులు చదివి మంచి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులు కూడా పిల్లలు చదువుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. తుమ్మల గుంట యం.పి.పి.స్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజర య్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లందుల సుబ్బిరామి రెడ్డి, మండల విద్యాశాఖాధికారులు విజయ, శంకరయ్య, ప్రధానోపాధ్యాయులు భారతి తదితరులు పాల్గొన్నారు.

గుండె చెరువైన బోనుపల్లె

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి
---- వీధిన పడ్డ భార్యా, పిల్లలు ----

విశాలాంధ్ర-తొట్టంబేడు : విధి వెక్కిరించడమంటే ఇదేనేమో..! మూడుముళ్ల బంధంతో నూరేళ్ళూ తోడుగా ఉంటానని బాస చేసిన భర్త తాను బతికుండగానే ఐదోతనాన్ని లాక్కెళ్ళాడంటూ బోరున విలపిస్తున్న భార్య ఓ వైపు..పాడెపై తండ్రి శవం... ఆయన మృతదేహంపై గుండెలవిసేలా రోదిస్తున్న తల్లి... అయినా ఏం జరిగిందో తెలియని పసికందుల అమాయక చూపులు ఇంకో వైపు... చావింట ఈ విషాద దృశ్యాలుచూసి కన్నీటి పర్యంతమైంది బోనుపల్లి. వివరాల్లోకి పోతే... తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం బోనుపల్లికి చెందిన కట్టుబోయిన వెంకటేష్ (మమ్మయ్య), గోపెమ్మకు నలుగురు సంతానం. ముందు ముగ్గురు ఆడపిల్లలు పుట్టగా నాలుగో సంతానంగా వెంకటేష్(24) జన్మించాడు. ముగ్గురు అక్కల మధ్య ఒక్కడే మగ బిడ్డ కావడంతో అల్లారు ముద్దుగా పెంచుకున్నారు గోపెమ్మ దంపతులు. ఈ క్రమంలో నాలుగేళ్ల కిందట మేనమామ కూతురు శ్రావణితో వెంకటేష్‌కి వివాహం జరిపించారు. వీరికి కూతురు జమున(3), శ్రీను(11 నెలలు) జన్మించారు. ఈ నేపథ్యంలో మద్యానికి బానిసైన తన స్నేహి తుడి చేత తాగుడు మాన్పించేందుకు మంగళవారం ఏర్పేడు మండలంలోని ఓసూరమ్మ దేవాలయానికి ద్విచక్రవాహనంలో వెళ్ళాడు వెంకటేష్. తిరిగివస్తుండగా శ్రీకాళహస్తి మండలం రామాపురం మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహ నాన్ని తప్పించబోయి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో వెంకటేష్ తలకు తీవ్ర గాయాలు కాగా అత్యవసర వైద్యం కోసం తిరుపతికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో తుదిశ్వాస విడిచాడు. వెంకటేష్ మరణ వార్త విని బోనుపల్లిలో విషాదం అలుముకుంది. పోస్టుమార్టం అనంతరం వెంకటేష్ మృతదేహాన్ని బుధవారం స్వగ్రామానికి తీసుకురాగా ఊరు మొత్తం అక్కడికి చేరి బోరును విలపించింది. భార్యా పిల్లలు అచ్చటా..ముచ్చటా తీర్చకనే నువ్వు అర్థాంతరంగా పోతే వాళ్ళ గతేంటంటూ రోదించారు. బంధువుల రోదన చూపరుల చేత కంట తడి పెట్టించాయి. ఏ దిక్కు లేకుండా రోడ్డున పడ్డ శ్రావణి ప్రభుత్వం ఆదుకోవాలని అర్థించడం బాధాకరం.

హెల్మెట్ ఉంటే... రామాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటేష్ హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలు పోయేవి కాదని పోలీసులు చెప్పారు. వెంకటేష్ బండి అదుపు తప్పి పడిపోయినప్పుడు ఆయన ఒంటిపై తీవ్ర గాయాలేమీ లేవనీ, కేవలం తలకు తగిలిన లోతైన గాయం కారణంగానే దుర్మరణం చెందాడని పోలీసులు చెప్పడం గమనార్హం. ఇదిలా ఉంటే ప్రమాదం జరిగిన సుమారు 2 గంటలైనా కూడా 108 ఘటనా స్థలికి చేరుకోలేక పోవడం కూడా వెంకటేష్ మృతికి ఓ కారణమని కూడా చెప్పుకుంటున్నారు.

బర్డ్ చరిత్రలో నూతన అధ్యాయం

- జూన్ 30 నుండి జూలై 2వ తేదీ వరకు ఆపరేటివ్ ఆర్థో ప్లాస్టీ సమ్మిట్ " పేరుతో లైవ్ సర్జరీలు
- దేశవ్యాప్తంగా 200 మందికి పైగా ఆర్థో డాక్టర్ల హాజరు

విశాలాంధ్ర-తిరుపతి : బర్డ్ ఆసుపత్రి చరిత్రలో నూతన అధ్యాయానికి తెర లేవనుంది. జూన్ 30వ తేదీ నుండి జూలై 2వ తేదీ వరకు " ఆపరేటివ్ ఆర్థో ప్లాస్టీ సమ్మిట్ " పేరుతో లైవ్ సర్జరీలు నిర్వహించే కార్యక్రమం నిర్వహించబోతోంది.టీటీడీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి అయ్యాయని ఆసుపత్రి ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి తెలిపారు.బర్డ్ ఆసుపత్రిలో గత నాలుగేళ్ళుగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రోగులకు అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్యం అందించడానికి కోట్ల రూపాయల ఖర్చుతో ఆధునిక స్కానర్లు, ఎక్స్ రే మిషన్లు, సి టి స్కానర్లు లాంటి అనేక యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. రోగులకు అందుబాటులో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి దాన్ని కూడా ఆధునీకరించారు. బర్డ్ ఆసుపత్రికి వచ్చే రోగులకే కాకుండా బయటి ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్న రోగులకు కూడా తక్కువ ఖర్చుకే సిటి, ఎక్స్ రే, రక్త పరీ క్షలు చేసే సదుపాయం అందుబాటులోకి తెచ్చింది. ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రులను తల దన్నేలా వసతులు కల్పించి పేదలకు ఉచితంగా సర్జరీలు చేస్తూనే, సొమ్ము చెల్లించి సర్జరీ చేయిం చుకునే శక్తి ఉన్న వారికి తక్కువ ధరకే మోకీలు మార్పిడి, ఇతర ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రి నిర్వహణలో అనేక మార్పులు తీసు కుని వచ్చి

ఆన్లైన్, ఫోన్ ఎస్ఎంఎస్ ద్వారా కూడా ఓపి సేవలు పొందే సదు పాయం ఏర్పాటు చేయడం జరిగింది. బర్డ్ వైద్య సేవలకు ప్రజల నుండి వస్తున్న స్పందనచూసి వైద్యసేవలు మరింత విస్తృతం చేయాలని టీటీడీ నిర్ణయించింది.

లైవ్ సర్జరీలు ఎందుకంటే... బర్డ్ ఆసుపత్రిలో ప్రపంచ స్థాయి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. దేశంలోని ప్రముఖ వైద్యులు వచ్చి ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న అరుదైన, క్లిష్టమైన ఆపరేషన్లను ఆసుపత్రి వైద్యులతో పాటు దేశంలోని ఆర్థో వైద్యులు చూసి అవగాహన పెంచుకోవడానికి ఈ సమ్మిట్ ఉపయోగపడుతుంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సమ్మిట్‌లో దేశంలోని టాప్ 20ఆర్థో వైద్య నిపుణులు లైవ్‌లో సర్జరీలు చేస్తారు. ఇప్పటిదాకా నమోదు చేసుకున్న సుమారు 200 మంది వైద్యులు బర్డ్ ఆసు పత్రిలోని ఆధునిక ఆపరేషన్ థియేటర్లో జరిగే సర్జరీలను ఫార్చ్యూన్ గ్రాండ్ రిడ్జ్ హోటల్ లో వీక్షిస్తారు. సర్జరీకి సంబంధించి తమకు తెలియని విషయాలను సర్జరీ చేస్తున్న ప్రముఖ వైద్యులను అడిగి తెలుసుకోవచ్చు. బర్డ్ చరిత్రలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి వైద్యుల నుండి వచ్చిన స్పందన దృష్ట్యా స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కూడా కల్పించాలని బర్డ్ ట్రస్ట్ నిర్ణయించింది. డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దీపక్ పర్యవేక్షణలో సమ్మిట్ ఏర్పాట్లన్నీ పూర్తి అయ్యాయని డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి తెలిపారు. ఫార్చ్యూన్ గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో జూన్ 30 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి సమ్మిట్ ను ప్రారంభిస్తారు. జేఈవో సదా భార్గవి ఇతర అధికారులు పాల్గొంటారు.